Eenadu 16 November 2011

# అయ్యప్ప దర్శనానికి ఆన్‌లైన్ వ్యవస్థ

- సమ్మతించిన కేరళ హైకోర్టు



**కోచి:** శబరిమలలో అయ్యప్పస్వామి దర్శనానికి ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ ఏర్పాటుకు కేరళ హైకోర్టు అనుమతించింది. ఇందుకోసం వాస్తవిక వరస వ్యవస్థను ప్రవేశ పెట్టేందుకు అంగీకారం తెలిపింది. అదనపు డీజీపీ (దక్షిణ మండలం) పి.చంద్రశేఖరన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ టి.బి.రాధాకృష్ణన్, జస్టిస్ సి.టి.రవికుమార్‌ల డివిజన్ ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. ప్రయోగాత్మక పద్ధతిలో వాస్తవిక వరస వ్యవస్థ (వర్చువల్ క్యూ సిస్టమ్)ను ఏర్పాటు చేసేందుకు పిటిషనర్ అనుమతి కోరారు. ఈ కొత్త వ్యవస్థ ప్రకారం అయ్యప్ప భక్తులు 18 మెట్లు ఎక్కేందుకు సన్నిధానంలోని వలియ నాద మండపం (ప్రధానాలయం) వద్ద వరసలో చేరే తేదీ, సమయాలను ఎంపిక చేసుకోవచ్చు. ఈ సౌకర్యం ఆలయం తెరచిన అనంతరం గంటకు వెయ్యి మంది భక్తులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. పంబ, సన్నిధానం, ఎరుమేలి, నీలక్కాల్, యాత్రికులకు సంబంధించిన ఇతర ప్రాంతాల్లో ప్రజారోగ్యం, పారిశుద్ధ్యంపై దృష్టిసారించాలని ఈ సందర్భంగా హైకోర్టు ఆదేశించింది.